రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

ఫిబ్రవరి 21, 2014

# ఆంధ్ర ప్రదేశ్ విభజనలో బీజేపి పాత్ర

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

తెలంగాణా ఏర్పాటు ఇప్పుడు సాధించడంతో, ఈ నిర్ణయం వలన రాజకీయ లబ్ది ఎవరికీ వస్తుంది, ఎవరికి రాదు అని రాజకీయ పరిశీలకులు, పత్రికా విలేఖర్లు విశ్లేషణలు ప్రారంభిస్తారు. ఈ కేంద్ర శాశన సభ నిర్ణయించిన విషయాన్ని అంత చిన్న దర్పణం ద్వారా చూడడం తెలివైన పనికాదు. తెలంగాణా అనేది ఆ ప్రాంతం ప్రజల యెక్క న్యాయమైన ఆకాంక్షగా ఉండేది. ఆ భావన ఎంత బలంగా ఉండేదంటే దానిని ఆలస్యం చేయడం వలన ఎక్కువ గొడవలకు దారితీసి ఉండేది. ఆ ప్రాంతం యొక్క ఆకాంక్షను మరల్చడం అనేది దాదాపుగా అసాధ్యం.

గత క్రొద్ది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను దుర్నిర్వహించడంతో అది పెరిగి పెద్దది అయ్యింది. ఛత్తీస్ గర్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ లాంటి రాష్ట్రాలను ఏర్పాటుచేసే సమయంలో అనుసరించిన ఏకాభిప్రాయ సాధన యత్నాలు చేయడం పోయి, కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలో నివసించే వారి మధ్య చిచ్చుపెట్టింది. మొత్తం రాష్ట్రంలో పాలన స్తంభించింది. ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనే అతి ఉత్సాహవంతమైన రాష్ట్రంగా ఉండేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాజకీయ అవకాశ వాదం, పెద్దమనిషితనం మధ్య ఒకదానిని ఎంచుకోవలసి వచ్చింది.

బీజేపి రాష్ట్ర శాఖ తెలంగాణా ఏర్పాటుకు మూడు దశాబ్దాలుగా కట్టుబడి ఉన్నది. కేంద్ర పార్టీ ఈ కోర్కెను 2006 లోనే ఆమోదించింది. అందువలన, బీజేపి దాని రెండు ఆశయాల సాధనకోసం పనిచేసింది. మొదటిది, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడం. రెండవది, సీమాంధ్ర ప్రజలకు న్యాయం చేకూర్చడం, ఎందుకంటే రాష్ట్రం విభజన వలన సీమాంధ్రకు ఆర్ధికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది. ఏదైనా ఒక వైపుకు

పూర్తిగా మొగ్గేవారు, వెంటనే లబ్ధిపొందాలని ఆశిస్తారు. రెండు ఆశయాలను సమతుల్యం చేయడం అనేది పరస్పర విరుద్ధమైన విషయం ఏమీకాదు. తమ రాష్ట్రం ఏర్పాటు అయినందున, హైదరాబాదు అందులో భాగం అయినందున తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఉభయ సభల్లో ఈ బిల్లు గెలవడం లేక ఓడడం అనేవి బీజేపిపై ఆధారపడి ఉండేది. బీజేపికి ఆ సమతుల్యాన్ని నిర్దేశించే అధికారం ఉన్నది. మేము ఎంతోకాలంగా తీరని తెలంగాణా సాధనవైపుగా పయనించాలని నిశ్చయించాము.

దానికి మరో రెండు సవాళ్ళు ఎదురయ్యాయి. సీమాంధ్ర అవసరాలను ఎలా బేరీజు వేయడం? తెలంగాణా ఏర్పాటు ప్రక్రియలో ప్రభుత్వం తప్పుచేసింది అని వెలుగులోకి తెచ్చేది ఎలా? రెండవ అంశాన్ని వెలుగులోకి తెస్తూ, హైదరాబాదు శాంతి భద్రతల విషయంలో మంత్రి వర్గానికి అధికారం అంతగట్టకుండా, దానిని గవర్నరు పరిదిలో ఉంచాల్సిన అవసరాన్ని గుర్తించి ప్రధాన ప్రతిపక్షంగా జాగ్రత్త పడడం మా బాధ్యత అనుకొన్నాము. ప్రభుత్వం ఈ విషయంలో ఖచ్చితంగా లేకపోవడం, నమ్మదగినట్టు వ్యవహరించక పోవడం మా ఆలోచనకు బలాన్ని చేకూర్చింది. అంతేగాకుండా, సీమాంధ్ర యెక్క ఆర్థిక అవసరాలను కాపాడేందుకు ప్రభుత్వం నుండి అనుకూలమైన హామీని పొందడం మా పార్టీ యెక్క దృఢ నిశ్చయం. దీనిని సాధించడం కొరకు పార్లమెంటరీ వ్యవస్థలో ఉన్న అన్నీ ఎత్తుగడలనూ వాడాము. అంతేగాక, మా పార్టీ సంఖ్యా బలాన్ని నిర్ధారించే స్థితిలో ఉండడం మరింత బలం చేకూర్చింది. అందువలన, రాజ్య సభలో మేము ప్రభుత్వం దగ్గర నుండి సీమాంధ్రకు ఐదేండ్లపాటు ప్రత్యేక విభాగ పరపతిని కల్పిస్తామని, సీమాంధ్రలో పెట్టే పెట్టుబడులపై ఇతర రాష్ట్రాల్లో లాగే పన్నుల రాయితీని కల్పిస్తామని, రాయల సీమకు, ఉత్తరాంధ్ర రాష్ట్రాలకు వెనుకబడిన జిల్లాల సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వం వద్ద హామీ రాబట్టాము. పోలవరంకు జాతీయ హోదా కల్పిస్తూ అక్కడి నిరాశ్రయులకు మరోచోటులో పునరావాసం కల్పించడం, 14వ ఆర్థిక వ్యవహారాల కమిషన్ దాని భాగం నిర్ణయించే వరకు సీమాంధ్రకు ఆర్థికావసరాలలో వెలితిని కేంద్రం పూరించడం లాంటి సదుపాయాలను కూడా సాధించాము. ఈ సదుపాయాలు కొంతవరకు న్యాయం చేకూరుస్తూ, సామాంధ్ర అవసరాలను చాలా వరకు తీరుస్తాయి.

ఇంకా సీమాంధ్రకు క్రొత్త రాజధాని నిర్మాణం లాంటి వాటికి కేంద్రం నుండి సహాయం లాంటివి ఇంకేమైనా అవసరమైతే, బీజేపి వాటిని కసాధించడంలో కూడా అనుకూలమైన పాత్రను పోషిస్తుంది.

కాలం గడిచేకోద్ది, సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఒక చిన్న రాజకీయ వర్గంగానే కొనసాగు తున్నప్పటికీ, బీజేపి ఒక బాధ్యతాయుతమైన పాత్రపోషిస్తూ రెండు ప్రాంతాల వారి అవసరాలను సమతూల్యముగా చేకూర్చేందుకు ప్రయత్నించిందని అందరూ గ్రహించగలరు.

* * * * *